**విలేకరులు కావలెను**

**పవర్** జాతీయ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఆసక్తి కలవారు, అనుభవం
కలవారుసంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా
ఆర్‌సీ ఇంచార్జ్‌లు, మండలాలవారీగా విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది

ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్

90004 88885



# Dr.PRK పవర్

పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప



**రామకృష్ణ హాస్పిటల్స్**

పక్షవాతం, డిస్క్ సమస్యలు,
నడుమునొప్పి,
మెడ నొప్పులకు
పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం



**రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్**

విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100



సంపుటి : 01 సంచిక : 318 | మంగళవారం 18 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 4


# బీజేపీ జాతీయ కార్యవర్గంలో భారీ మార్పులు

**పురంధేశ్వరికి జాతీయ ఉపాధ్యక్షురాలిగా నియామకం**

**తెలంగాణ నేతలకు పెద్దగా దక్కని ప్రాధాన్యత**

**ఏడు నెలల తర్వాత నితిన్ నబిన్ కొత్త టీమ్**



న్యూఢిల్లీ, పవర్ న్యూస్

ఏడు నెలల తర్వాత భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తన కొత్త టీమ్‌ను ప్రకటించారు. పార్టీ భవిష్యత్ వ్యూహాలు, సంస్థాగత బలోపేతాన్ని దృష్టిలో పెట్టుకుని కీలక పదవుల్లో మార్పులు, చేర్పులు చేశారు. కొత్త కార్యవర్గంలో పలువురు సీనియర్ నేతలకు కీలక బాధ్యతలు అప్పగించగా.. మరికొందరికి పదవులు కొనసాగించారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులుగా మొత్తం 13 మందిని నియమించారు. ఇందులో రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే, ఆంధ్రప్రదేశ్ నుంచి రామ్ మాధవ్, పురంధేశ్వరి వంటి కీలక నేతలకు చోటు దక్కింది. ఇదే సమయంలో తెలంగాణకు చెందిన డీకే అరుణను జాతీయ ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించారు. కొత్త జాతీయ కార్యవర్గంలో తెలంగాణకు ప్రాతినిధ్యం దక్కకపోవడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. జాతీయ ప్రధాన కార్యదర్శులుగా మొత్తం ఎనిమిది మందిని నియమించారు. మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి జాతీయ జనరల్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించారు. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న బీఎల్ సంతోష్‌ను సంస్థాగత ప్రధాన కార్యదర్శి పదవిలో కొనసాగించారు. ఆయనకు పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో కీలక బాధ్యతలు యథావిధిగా కొనసాగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విష్ణువర్ధన్‌రెడ్డికి కూడా కొత్త బృందంలో కీలక బాధ్యత లభించింది. ఆయనను జాయింట్ కో-ఆర్డినేటర్‌గా నియమించారు. అలాగే కేంద్ర కార్యాలయ ..మిగతా 2లో




# నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తాం

**టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి**

**ప్రజలను ఆఫీసులకు తిప్పే అధికారులపై చర్యలు తీసుకుంటాం**

**మీడియా సమావేశంలో పొంగులేటి వివరణ**

హైదరాబాద్, పవర్ న్యూస్

ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ అధికా రుల పొరపాటు వల్ల ఇలా జరిగిందన్నారు. 22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందన్నారు. అధికారుల తరఫున క్షమాపణలు కోరుతున్నానని మంత్రి అన్నారు. ప్రైవేటు ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి ..మిగతా 2లో

# సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవం

## గత పాలకులు టిమ్స్‌లకు కొబ్బరికాయలు కొట్టి వదిలేశారు

**డెబ్బై శాతం నర్సులు రోగికి సేవలు అందిస్తే, 30 శాతం డాక్టర్లే క్రిటికల్ కేర్ చూస్తున్నారు**

**విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది**

**వచ్చే ఏడాదికల్లా ఉస్మానియా సహా అన్ని ఆస్పత్రులు ప్రారంభిస్తాం**

**సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి**




హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటు లో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే విధంగా వరంగల్‌లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం ..మిగతా 2లో

# కల్తీపై ఉక్కుపాదం.. తెలంగాణలో కొత్తగా 'టీజీ సేఫ్'

**టీజీ సేఫ్ తొలి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అవినాష్ మహంతి**

**ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ విభాగాలను కలిపి కొత్త అథారిటీ ఏర్పాటు**

**ఆహార, ఔషధాల కల్తీని అరికట్టడమే ప్రధాన లక్ష్యం**

**పైలట్ ప్రాజెక్టుగా హైదరాబాద్‌లోని క్యూర్ ఏరియాలో అమలు**

హైదరాబాద్, పవర్ న్యూస్




తెలంగాణలో ఆహార, ఔషధాల కల్తీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టీజీ సేఫ్)' తొలి కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి అవినాష్ మహంతి బాధ్యతలు స్వీకరించారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు, ఆహార పదార్థాలు, నిత్యావసర ఔషధాల నాణ్యత, భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయడమే లక్ష్యంగా ఈ నూతన వ్యవస్థను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది.




# కళ్యాణ లక్ష్మి కొనసాగుతుంది

**గత ప్రభుత్వం పక్కాగా అమలు చేయలేదు**

**అందుకే కోర్టుల్లో కేసులు వచ్చాయి.. దీనిపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేస్తున్నాం**

**మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి**

హైదరాబాద్, పవర్ న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కళ్యాణ లక్ష్మి పథకంపై వివరించారు. కళ్యాణ్ లక్ష్మి పథకం పై ఇప్పటివరకు జారీ చేసిన 8 జీవోలను ఒక పిటిషన్ హైకోర్టులో వేసిందన్నారు. అందులో భాగంగా ఈ పథకాన్ని ఆపాలని హైకోర్టు మధ్యంతర ఆదేశాలకు ఇవ్వడం జరిగింది. దీనిపై డివిజనల్ బెంచ్ కు అప్పీల్ కై వెళుతున్నాము. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం అని మంత్రి తెలిపారు. ఈ పథంలోని లొసుగులు ఏదైనా ఉంటే అది గత ప్రభుత్వం 2014లో చేసిన పొరపాటు వల్ల తలెత్తినది. అప్పుడు సరైన రీతులో ఉత్తర్వులు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. తమ ప్రభుత్వం త్వరలో గత ప్రభుత్వం చేసిన అన్ని తప్పిదాలను సరిచేసి ఈ పథకం కొనసాగేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం పథకం లోప భూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ పథకం ..మిగతా 2లో

# సర్ జాబితా విడుదల

**78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాల స్వీకరణ**

**నోటీసులు అందుకోనున్న 92 లక్షల మంది సంబంధిత పత్రాలను సమర్పించాలి**

**ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల స్వీకరణ**

**2.73 శాతం మంది చనిపోయిన వారిగా గుర్తింపు**

**సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు**

**32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని గుర్తింపు**

**అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల**




హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. సర్ ప్రక్రియలో మొదటి భాగం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు అందినట్లు తెలిపారు. 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే 32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని ..మిగతా 2లో

# నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తాం

మొదటి పేజీ తరువాయి...

త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దని పొంగులేటి అన్నారు. 22ఎ వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. దీన్ని బూచిగా చూపి ప్రజలను ఆఫీస్‌ల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో సత్వర కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18005- 994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్‌లో 49, సంగారెడ్డిలో 38 అప్లికేషన్లు వచ్చాయి. ప్రైవేట్ భూమిని 22-ఎ కింద పెట్టారని 757 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవన్నీ 22-ఎ జాబితాలోకి ఎందుకు వచ్చాయనే అంశంపై చర్చించాం. ప్రైవేటు ఆస్తుల యజమానులను ఇబ్బందిపెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గ్రౌండ్ రియాలిటీ ఎలా ఉందనే అంశంపై సమీక్షించాం. న్యాయంగా ఉన్నవాటిని త్వరలోనే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కోర్టులకు వెళ్లాల్సిన పనిలేదు. అధికారులకు అప్లికేషన్స్ ఇస్తే చాలని మంత్రి వివరించారు. న్యాయబద్ధమైన మీ ఆస్తులకు తొందరగా క్లియరెన్స్ లభిస్తుంది. ప్రజలు ఆందోళన చెందవద్దు. కొన్ని ప్రాంతాల్లో అధికారుల తప్పిదాలను గుర్తించాం. కోర్టు ఆదేశాలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయకపోవడం వల్లే సమస్య ఏర్పడింది. అధికారుల తప్పిదాలను సవరణ చేస్తున్నాం. నిజమైన కేసులు త్వరలోనే పరిష్కారం అవుతాయని అన్నారు.

# సర్ జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి...

గుర్తించారు. ఈ నేపథ్యంలో సుమారు 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించు కోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు వీలైనంత త్వరగా స్పందించాలని కోరారు. ఏ కారణంతో నోటీసు జారీ చేశావటరీ స్పష్టంగా తెలియజేస్తామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాలు, సంబంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. పరిశీలన పక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సర్ పక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మందికి పైగా అధికారులు పాల్గొంటారని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. ఎవరి ఓట్లు అయినా లేకపోతే ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

## బీజేపీ జాతీయ కార్యవర్గంలో భారీ మార్పులు

మొదటి పేజీ తరువాయి...

ఇన్‌చార్జ్‌గా తరుణ్ చుగ్‌ను నియమించారు. ఓబీసీ విభాగానికి కొత్త అధ్యక్షుడిగా అమర్‌పాల్ మౌర్యను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక వ్యవహారాల్లోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను పార్టీ కోశాధికారిగా నియమించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలు నిర్వహించిన రాజేష్ అగర్వాల్ స్థానంలో పీయూష్ గోయల్ బాధ్యతలు చేపట్టనున్నారు.

## కళ్యాణ లక్ష్మి కొనసాగుతుంది

మొదటి పేజీ తరువాయి...

ఇలా అయిందన్నారు. కౌంటర్ ఫైల్ చేయడానికి అధికారుల లోపమా లేదా ప్రభుత్వంలో న్యాయపరమైన అంశాలు చూసే వారి లోపమా అని విచారణ చేస్తున్నాం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

## డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా..

మొదటి పేజీ తరువాయి...

లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఏకంగా ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు లాంటి ప్రభుత్వ భూములను కూడా 22ఎ నిషేధిత జాబితాలో పెట్టారంటే ఈ అధికారుల పనితీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది ప్రాపర్టీలను రాత్రికి రాత్రి ప్రొహిబిషన్ లిస్ట్‌లో చేర్చారు. శ్రీనగర్ కాలనీ సర్వే నంబర్ 8, 9లలో గత 20 ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని ప్రశాంతంగా నివసిస్తున్న ప్రజల ప్రాపర్టీలను కూడా ఇపడు 22ఎలో పెట్టడం దుర్మార్గం. 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న అపార్ట్‌మెంట్ ప్లాట్లను కూడా నిషేధిత జాబితాలో పెడితే ఆ ప్రజలు ఇపడు ఎక్కడికి పోవాలని హరీశ్ రావు ప్రశ్నించారు. తమ ప్రాపర్టీ 22ంలో ఉందన్న విషయం చాలామంది సామాన్యులకు తెలియడం లేదు. తీరా రిజిస్ట్రేషన్ కోసం చలాన్లు కట్టి, డబ్బులు చెల్లించిన తర్వాత.. చివర్లో మీ భూమి 22ఎ లో ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ ఆపేస్తున్నారు. పైగా రిజిస్ట్రేషన్ కోసం కట్టిన చలాన్ డబ్బులు కూడా వాపస్ ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల సొమ్మును నిలువునా దోచుకుంటోందని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం నుంచి అధికారికంగా ఔక్షఅ వచ్చిన భూములకు బ్యాంకులు కూడా లోన్లు ఇచ్చాయి. ఇపడు అవే భూములను తీసుకొచ్చి 22ఎ లో పెట్టడంతో అటు ప్రజలు, ఇటు బ్యాంకులు ఇద్దరూ ఆగం అవుతున్నారు. బంజారాహిల్స్ హౌసింగ్ సొసైటీ లాంటి ప్రాంతాలను సైతం ప్రొహిబిషన్ లో పెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు హరీశ్ రావు. 22ఎ అనేది ఈ ప్రభుత్వానికి ప్రజలను అడ్డగోలుగా దోచుకునే ఒక ఆయుధంగా మారిందన్నారు. రెవెన్యూ శాఖలో ఏ పని కావాలన్నా, 22ం నుంచి భూమిని బయటకు తీయాలన్నా 30 శాతం కమీషన్ ఇవ్వాలనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. 30 శాతం కమీషన్ లేనిదే రెవెన్యూ శాఖలో ఒక్క ఫైల్ కూడా కదలడం లేదు. చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఎ ప్రొహిబిషన్ లిస్ట్‌లో ఉందంటే ఆశ్చర్యం కలుగుతోంది. తన సొంత ఇంటికి సెగ తగిలే సరికి ప్రభుత్వంలో హడావిడి మొదలైందన్న హరీశ్ రావు. మీకు చురుకు తగిలితేనే కానీ సామాన్యుల బాధలు పట్టవా స్వయంగా ముఖ్యమంత్రి పరిస్థితే ఇలా ఉంటే, ఇక రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి. వాళ్ల గోడు ఎవరు వినాలి. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది ఈ ప్రభుత్వ తీరని హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

# సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవం

మొదటి పేజీ తరువాయి...

చేస్తున్నామని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, మహిళా సంక్షేమంతో పాటు విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని, మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్ప స్థానాల్లో చూడాలని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం అన్నారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈరోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. అందుకే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టిమ్స్ ను ప్రారంభించుకున్నాం సీఎంఆర్ఎఫ్ కోసం రూ. 2526 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు రూ. 5226 కోట్లు పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేశాం. రెండేళ్లలో రూ.21,800 కోట్లు వైద్య ఆరోగ్య శాఖ కోసం ఖర్చు చేశాం. ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరితే, పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కొత్త ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రయత్నించలేదు. టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ ఆసుపత్రికి కేవలం టెంకాయకొట్టి వదిలేశారు. మేం అధికారంలోకి వచ్చాక సనత్ నగర్, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం వివరించారు. ఇవన్నీ పూర్తయితే 10 వేల పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయి.2027, డిసెంబర్ 9 వరకు ఉస్మానియా, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేస్తాం.అన్నారు. కార్యక్రమంలో మంత్రులు దావటరీదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, ఆగస్టు 17

పటాన్ చెరు పట్టణానికి చెందిన సీసాల రాజు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహిస్తున్న పటాన్ చెరు--తిరుపతి పాదయాత్రను సోమవారం పట్టణంలోని మహంకాళి దేవాలయం వద్ద పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో వరుసగా 22 సంవత్సరాలుగా తిరుపతికి పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆధ్యాత్మిక విశ్వాసంతో చేపడుతున్న ఈ పాదయాత్ర విజయవంతంగా సాగాలని, యాత్రికులందరికీ శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం కిష్టారెడ్డిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాణిక్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుపతి పాదయాత్రను కూడా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారు సురక్షితంగా తిరుపతి చేరుకుని స్వామివారిని దర్శించుకోవాలని ఆకాంక్షించారు.



# నూతన కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధుల కేటాయింపు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## అంజనాద్రి నగర్‌లో రూ.20 లక్షలతో యుజిడి పనులకు శంకుస్థాపన

అమీన్ పూర్, ఆగస్టు 17

నూతనంగా ఏర్పడుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని నర్రేగూడెం అంజనాద్రి నగర్ కాలనీలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న యుజిడి (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు సోమవారం ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర సౌకర్యాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. నూతన కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ వాటిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. య యుజిడి పనులు పూర్తయితే కాలనీ ప్రజలకు మురుగునీటి సమస్య నుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే అన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలరాజు, ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఇంజనీర్ వెంకటరమణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నూతన వ్యాపార సంస్థలు, గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి











వరంగల్ / పవర్ దినపత్రిక:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు శుక్రవారం నియోజకవర్గ పరిధిలో పలు ఆధ్యాత్మిక, శుభకార్యాలు మరియు నూతన వ్యాపార సంస్థల ప్రారంభోత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన: నియోజకవర్గంలోని 4వ డివిజన్ పరిధిలోని యాదవ్ నగర్ లో నూతనంగా ప్రతిష్టిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

**VS అకాడమీ ప్రారంభోత్సవం:** 7వ డివిజన్ పరిధిలోని చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన VS అకాడమీ (Hair & Beauty Makeup)ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులకు అభినందనలు తెలిపి, యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమని, ఈ సంస్థ భవిష్యత్తులో మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

ReStyle Hair Studio ప్రారంభం: అలాగే కాజీపేటలో వంగపల్లి నాగరాజు నూతనంగా ఏర్పాటు చేసిన ReStyle Hair Studioను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి, వ్యాపారం మంచి లాభాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.నూతన గృహప్రవేశ వేడుక: అనంతరం సీనియర్ నాయకులు నలుబోల సతీష్ గారి సోదరుడు నలుబోల రమేష్--ఉమా దంపతులు నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు హాజరయ్యారు. ఈ వేడుకలో దంపతులకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపి, నూతన గృహంలో వారు సిరిసంపదలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా దీవించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.




# సీపీని కలిసిన నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గం

వరంగల్ / కాకతీయ బ్యూరో:

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఇటీవల ఎన్నికైన నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు సోమవారం పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను సీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నోడల్ అధికారి, అదనపు డీసీపీ ప్రభాకర్‌రావు నూతన కార్యవర్గ సభ్యులను సీపీకి పరిచయం చేశారు.

ఈ నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా కె. కరుణాకర్, ఉపాధ్యక్షులుగా బి. సతీష్, బి. శరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇ. వీరభద్రరావు, సంయుక్త కార్యదర్శిగా టి. నరేష్, కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎస్. ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా బి. నరేష్ ఎన్నికయ్యారు. అలాగే కార్యనిర్వాహక సభ్యులుగా ఎం. తులసి, సి.హెచ్. మహేందర్ యాదవ్, ఏ. రమేష్, ఎన్. ప్రవీణ్, ఎం.డి. తాజుద్దీన్, పి. సర్వేశ్ బాధ్యతలు




చేపట్టారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి సీపీ అభినందనలు తెలిపి, పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ శ్రీనివాస్, ఏసీపీలు నాగయ్య, సదయ్య మరియు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

• హాకీ వరల్డ్ కప్..

# ఇంగ్లండ్ వర్సెస్ భారత్

- తొలి మ్యాచ్‌లో వేల్స్‌పై 3-1తో గెలిచిన టీమిండియా
- పాకిస్థాన్‌పై 4-1తో విజయం సాధించిన ఇంగ్లండ్
- ఫీల్డ్ గోల్స్ ఫినిషింగ్‌పై భారత్ ప్రత్యేక దృష్టి
- పాయింట్ల పట్టికలో అగ్రస్థానం కోసం హోరాహోరీ పోరు
- తొలి పోరులో చైనాను నిలువరించిన భారత మహిళల జట్టు

**గెలుపే లక్ష్యంగా బరిలోకి**

హాకీ ప్రపంచకప్‌లో భారత్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. పూల్-డి రెండో లీగ్ మ్యాచ్‌లో సోమవారం సాయంత్రం బలమైన ఇంగ్లండ్‌తో నెదర్లాండ్‌లోని స్టేడియంలో భారత్ తలపడనుంది. తొలి మ్యాచ్‌లో వేల్స్‌పై 3-1తో విజయం సాధించిన భారత జట్టు.. అదే జోరును కొనసాగించాలని భావిస్తోంది. మరోవైపు ఇంగ్లండ్ కూడా తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 4-1తో ఘన విజయం సాధించి ఆత్మవిశ్వాసంతో ఉంది. ఇరు జట్లు వరుసగా రెండో విజయంపై కన్నేయడంతో ఈ మ్యాచ్ పూల్-డి పాయింట్ల పట్టికలో ఆధిపత్యాన్ని నిర్ణయించడంలో కీలకం కానుంది.



## ఫీల్డ్ గోల్స్‌పై దృష్టి



వేల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ సాధించిన మూడు గోల్స్ పెనాల్టీ కార్నర్ల ద్వారానే వచ్చాయి. సంజయ్ తొలి గోల్ చేయగా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు అద్భుత పెనాల్టీ కార్నర్ గోల్స్‌తో భారత్‌కు మూడు పాయింట్లు అందించాడు. అయితే ఓపెన్ ప్లేలో ఫీల్డ్ గోల్ సాధించకపోవడం జట్టుకు ఆందోళన కలిగిస్తోంది. ప్రత్యర్థి సర్కిల్‌లోకి పలుమార్లు చొచ్చుకెళ్లి అవకాశాలు సృష్టిస్తున్నప్పటికీ.. వాటిని గోల్స్‌గా మలచడంలో భారత్ మరింత మెరుగుపడాల్సి ఉంది. ఇంగ్లండ్ వంటి పటిష్ట జట్టుపై ఫీల్డ్ గోల్స్ ఫినిషింగ్ కీలకంగా మారనుంది.

## రసవత్తర పోరుకు రంగం సిద్ధం

భారత్, ఇంగ్లండ్ మధ్య పోరు ఎప్పుడూ ఆసక్తికరంగానే సాగుతుంది. పారిస్ ఒలింపిక్స్ క్వార్టర్‌ఫైనల్ ఇందుకు చక్కటి ఉదాహరణ. మ్యాచ్ 17వ నిమిషంలో భారత డిఫెండర్ అమిత్ రోహిదాస్ రెడ్ కార్డుతో మైదానం వీడినా.. భారత్ 10 మంది ఆటగాళ్లతోనే అద్భుతంగా పోరాడి ఇంగ్లండ్‌ను ఓడించింది. అనంతరం భారత జట్టు కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. ఇటీవల లండన్‌లో జరిగిన ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లోనూ ఇరు జట్లు రెండుసార్లు తలపడ్డాయి. రెండు మ్యాచ్‌లు నిర్ణీత సమయంలో డ్రాగా ముగియగా.. షూటౌట్‌లో చెరో విజయాన్ని అందుకున్నాయి. హెడ్‌టుహెడ్ రికార్డులో భారత్ 10 విజయాలతో స్వల్ప ఆధిక్యంలో ఉండగా.. ఇంగ్లండ్ 9 మ్యాచ్‌ల్లో గెలిచింది. మరో 5 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.

## వ్యూహాలకు పదును

భారత స్టార్ మిడ్‌ఫీల్డర్ హార్దిక్ సింగ్ మాట్లాడుతూ.. సమాన బలం కలిగిన రెండు జట్లు తలపడుతున్నప్పుడు మ్యాచ్ తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో జరిగిన పరిణామాలను పక్కనపెడితే ఇంగ్లండ్ ఆటగాళ్లతో తమకు మైదానం వెలుపల మంచి స్నేహం ఉందన్నాడు. పెద్ద టోర్నీల్లో ఇంగ్లండ్‌పై భారత్ మంచి ప్రదర్శన కనబరిచిందని, అయితే ప్రత్యర్థిని ఎట్టి పరిస్థితుల్లోనూ తక్కువ అంచనా వేయబోమని స్పష్టం చేశాడు. భారత ప్రధాన కోచ్ క్రెయిగ్ ఫుల్టన్ మాట్లాడుతూ.. ప్రొ లీగ్‌తో పోలిస్తే ప్రపంచకప్ వాతావరణం పూర్తిగా భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. పూల్‌లో ఇంగ్లండ్ అత్యున్నత ర్యాంకింగ్ కలిగిన జట్టు అని, ఆ జట్టులో నాణ్యమైన ఆటగాళ్లు ఉన్నారని తెలిపారు. అయితే ఇంగ్లండ్ ఆటతీరుకు అనుగుణంగా తమ వద్ద పక్కా వ్యూహాలు ఉన్నాయని, వాటిని సమర్థంగా అమలు చేసి మూడు పాయింట్లు సాధించడమే లక్ష్యమని చెప్పారు. నాలుగు పూల్స్‌లో టాప్ 2లో నిలిచే జట్లు తదుపరి దశకు చేరుకునే నేపథ్యంలో.. భారత్ ఈ మ్యాచ్‌లో డిఫెన్స్ క్రమశిక్షణతో పాటు పెనాల్టీ కార్నర్లు, ఫీల్డ్ గోల్స్‌ను సమర్థంగా సద్వినియోగం చేసుకోవడం అత్యంత కీలకం.

## చైనాను నిలువరించిన భారత మహిళలు

మరోవైపు మహిళల విభాగంలో భారత జట్టు ఒలంపిక్ రజత పతక విజేత చైనాను 2-2తో నిలువరించింది. ఆదివారం జరిగిన గ్రూప్‌డి మ్యాచ్‌లో భారత్ తరఫున నవ్‌నీత్ 8వ నిమిషంలో, దీపిక 26వ నిమిషంలో గోల్స్ చేశారు. చైనా తరఫున జాంగ్ యింగ్ 14వ నిమిషంలో, మా నింగ్ 39వ నిమిషంలో గోల్స్ సాధించారు. చైనా ఫేవరెట్‌గా బరిలోకి దిగినా.. భారత మహిళలు వ్యూహాత్మకంగా ఆడి ప్రత్యర్థిని కట్టడి చేశారు. ఇదే గ్రూప్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో ఇంగ్లండ్ 4-0తో దక్షిణాఫ్రికాను ఓడించింది. మంగళవారం దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది.



# హండ్రెడ్‌లో డబుల్ ధమాకా!

- తొలి ప్రయత్నంలోనే హండ్రెడ్ టైటిల్
- రాకెట్స్‌పై ఉత్కంఠ విజయం
- గోయెంకాకు తొలి మేజర్ టైటిల్
- మహిళల ఫైనల్లో సన్‌రైజర్స్‌కు నిరాశ
- ట్రెంట్ రాకెట్స్ తొలి టైటిల్







: క్రికెట్ అభిమానులను అలరించిన 'ద హండ్రెడ్' ఆరో ఎడిషన్ అట్టహాసంగా ముగిసింది. పురుషుల విభాగంలో మాంచెస్టర్ సూపర్ జెయింట్స్ (ఎంఎస్‌జీ) తమ తొలి టైటిల్‌ను సొంతం చేసుకుంది. లండన్‌లోని చారిత్రక లార్డ్స్ మైదానంలో జరిగిన ఫైనల్‌లో ట్రెంట్ రాకెట్స్‌పై 5 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ట్రెంట్ రాకెట్స్ నిర్ణీత బంతుల్లో 8 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది. 159 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మాంచెస్టర్ సూపర్ జెయింట్స్‌కు ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. కేవలం 38 బంతుల్లోనే 72 పరుగులు చేసి జట్టు విజయానికి బలమైన పునాది వేశాడు. అయితే మ్యాచ్ చివరి దశలో ఉత్కంఠ తారస్థాయికి చేరింది. చివరి మూడు బంతుల్లో మూడు పరుగులు అవసరమైన సమయంలో లియామ్ డాసన్ అద్భుతమైన సిక్సర్ బాది మాంచెస్టర్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. దీంతో తొలి ప్రయత్నంలోనే మాంచెస్టర్ సూపర్ జెయింట్స్ ద హండ్రెడ్ టైటిల్‌ను ముద్దాడింది.

## గోయెంకా ఫ్రాంచైజీకి తొలి మేజర్ టైటిల్

ఈ విజయం జట్టు యజమాని, లక్నో సూపర్ జెయింట్స్ సహ యజమాని సంజీవ్ గోయెంకాకు ప్రత్యేకంగా నిలిచింది. క్రికెట్ ఫ్రాంచైజీ యజమానిగా ఆయనకు ఇదే తొలి మేజర్ టోర్నమెంట్ టైటిల్. విజయం అనంతరం గోయెంకా 'ఎక్స్' వేదికగా ఆనందం వ్యక్తం చేస్తూ.. తొలి సీజన్‌లోనే చాంపియన్లుగా నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. టిమ్ సీఫెర్ట్, నూర్ అహ్మద్, కెప్టెన్ జోస్ బట్లర్ సహా మొత్తం జట్టు సమష్టి కృషిని ఆయన ప్రశంసించారు.గతంలో 'మాంచెస్టర్ ఒరిజినల్స్'గా ఉన్న జట్టును గోయెంకా ఈ ఏడాదే కొనుగోలు చేసి 'మాంచెస్టర్ సూపర్ జెయింట్స్'గా పేరు మార్చారు. పేరు మారిన తొలి సీజన్‌లోనే టైటిల్ సాధించడం విశేషంగా నిలిచింది. జట్టు కెప్టెన్ జోస్ బట్లర్ కూడా విజయంపై భావోద్వేగానికి గురయ్యాడు. చివరి బంతుల వరకు ఉత్కంఠ కొనసాగినా.. చివరకు విజయం దక్కడంతో ఎంతో ఉపశమనంగా ఉందని, ట్రోఫీ కోసం వరుసగా ఐదు మ్యాచ్‌లు గెలిచామని, ఈ విజయానికి తమ జట్టు పూర్తిగా అర్హమని పేర్కొన్నాడు.

## ట్రెంట్ రాకెట్స్‌కు మెయిడెన్ టైటిల్.. సన్ రైజర్స్ కు నిరాశ

మరోవైపు హండ్రెడ్ విమెన్స్ విజేతగా ట్రెంట్ రాకెట్స్ నిలిచింది. సన్‌రైజర్స్ లీడ్స్ విమెన్‌తో జరిగిన ఫైనల్లో ట్రెంట్ రాకెట్స్ 8 వికెట్ల తేడాతో నెగ్గి తొలిసారి చాంపియన్స్‌గా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ లీడ్స్ 91 పరుగులకే కుప్పకూలింది. అనాబెల్ సదర్లాండ్ (25 పరుగులు) టాప్ స్కోరర్‌గా నిలవగా, డాని గిబ్సన్ 22 పరుగులతో పర్వాలేదనిపించింది. ట్రెంట్ బౌలర్లలో కిమ్ గార్త్, సమంతా బేట్స్, చార్లీ ఫిలిప్స్, జార్జియా ఆడమ్స్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం ట్రెంట్ రాకెట్స్ మరో 46 బంతులు మిగిలి ఉండగానే రెండు వికెట్లు కోల్పోయి 92 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఓపెనర్లు సోఫియా డంక్లే (41) రాణించగా.. బెత్ మూనీ (31 నాటౌట్) ఆఖరి వరకు నిలిచి జట్టును గెలిపించింది. జార్జియా ఆడమ్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, అన్నాబెల్ సదర్లాండ్ (315 పరుగులు, 11 వికెట్లు) ప్లేయర్ ఆఫ్ సిరీస్ అవార్డు గెలుచుకున్నారు.

# ఆసీస్‌పై బంగ్లా విజయం

- డబ్ల్యూటీసీ పట్టికలో మార్పులు
- నాలుగో స్థానంలో బంగ్లాదేశ్
- ఐదో స్థానానికి భారత్
- ఉత్కంఠగా డబ్ల్యూటీసీ రేసు




డార్విన్ వేదికగా ఆస్ట్రేలియాపై బంగ్లాదేశ్ సాధించిన చారిత్రక విజయంతో ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టిక ఒక్కసారిగా తలకిందులైంది. కంగారూ జట్టు అగ్రస్థానానికి గండిపడగా, బంగ్లాదేశ్ తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. మరోవైపు భారత జట్టు అవకాశాలపై ఈ ఫలితం పెను ప్రభావాన్ని చూపుతోంది.

## కంగారూల గడ్డపై బంగ్లా చారిత్రక సరికొత్త చరిత్ర..

డార్విన్‌లోని మర్రారా మైదానంలో ముగిసిన తొలి టెస్టు పోరులో బంగ్లాదేశ్ అద్భుత ప్రదర్శనతో కదం తొక్కింది. కేవలం నాలుగు రోజుల్లోనే ముగిసిన ఈ సమరంలో ఆస్ట్రేలియాను తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తు చేసి సరికొత్త చరిత్ర లిఖించింది. ఆసీస్ గడ్డపై బంగ్లాదేశ్‌కు ఇదే మొట్టమొదటి టెస్ట్ విజయం కావడం విశేషం.

## పాయింట్ల పట్టికలో దూకుడు.. ఆసీస్‌కు గట్టి దెబ్బ..

ఈ చిరస్మరణీయ గెలుపుతో ప్రస్తుత ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ చక్రంలో బంగ్లాదేశ్ నాలుగో స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. ఆడిన ఐదు మ్యాచ్‌లలో మూడో విజయం సాధించడంతో ఆ జట్టు పాయింట్ల శాతం 58.33 నుంచి ఏకంగా 66.67 శాతానికి ఎగబాకింది. మరోవైపు అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆస్ట్రేలియాకు ఈ ఓటమి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. వారి పాయింట్ల శాతం 87.50 నుంచి 77.77 శాతానికి పడిపోయింది. ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న దక్షిణాఫ్రికా (75.00 శాతం) ఆసీస్‌కు అత్యంత చేరువగా వచ్చింది. మూడో స్థానంలో న్యూజిలాండ్ 72.22 శాతంతో కొనసాగుతోంది.

## భారత్‌పై తీవ్ర ప్రభావం.. రెండో పోరుకు రంగం సిద్ధం

ఈ అనూహ్య మార్పుల వల్ల ఐదో స్థానంలో ఉన్న భారత జట్టు (48.15 శాతం), ఆరో స్థానంలో ఉన్న శ్రీలంక (41.67 శాతం) తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. బంగ్లాదేశ్ దూకుడుతో ఫైనల్ రేసు మరింత ఉత్కంఠగా మారింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు పోరు ఆగస్టు 22 నుంచి సౌత్ మెకేలోని గ్రేట్ బారియర్ రీఫ్ మైదానంలో జరగనుంది.

WORLD TEST CHAMPIONSHIP
2025-27
Standings after AUS vs BAN first Test 2026

| No | TEAMS | M | W | L | D | P | PCT |
|---|---|---|---|---|---|---|---|
| 1 | AUS | 9 | 7 | 2 | 0 | 84 | 77.78 |
| 2 | SA | 4 | 3 | 1 | 0 | 36 | 75.00 |
| 3 | NZ | 6 | 4 | 1 | 1 | 52 | 72.22 |
| 4 | BAN | 5 | 3 | 1 | 1 | 40 | 66.67 |
| 5 | IND | 9 | 4 | 4 | 1 | 52 | 48.15 |
| 6 | SL | 4 | 1 | 1 | 2 | 20 | 41.67 |
| 7 | ENG | 13 | 4 | 8 | 1 | 38 | 24.36 |
| 8 | PAK | 6 | 2 | 4 | 0 | 16 | 22.22 |
| 9 | WI | 12 | 2 | 8 | 2 | 30 | 20.83 |





# దక్షిణాది ఏంజిల్

## ఎల్లో చీరలో త్రిష మెరుపుల్

దక్షిణాది సినీ పరిశ్రమలో దశాబ్దాలుగా తన ఏకఛత్రాధిపత్యాన్ని కొనసాగిస్తున్న పాపులర్ నటి త్రిష కృష్ణన్ తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సంప్రదాయబద్ధమైన పసుపు రంగు చీర ధరించి దేవకన్యలా మెరిసిపోతున్న తన ఫోటోలను ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. విశేషమేమిటంటే ఆ చీర తన తల్లిదేనని తెలిపి అభిమానులను మురిపించారు. ఈ రాయల్ లుక్‌లో త్రిషను చూసిన అభిమానులు, నెటిజన్లు ఏజ్‌లెస్ క్వీన్ అని ప్రశంసిస్తున్నారు. నాలుగు పదుల వయసుకు చేరువవుతున్నా త్రిష గ్లామర్ లో కించిత్ కూడా మార్పు రాలేదని.. రోజురోజుకూ ఆమె మరింత అందంగా తయారవుతున్నారని అభిమానులు మురిసిపోతున్నారు. నటి ఖుష్బూ సుందర్, ఐశ్వర్య కల్పాతి సహా పలువురు సినీ ప్రముఖులు త్రిష అలంకరణకు.. తన అందమైన రూపానికి ఫిదా అయిపోయి ప్రశంసలను కురిపించారు. కొందరు నెటిజన్లు త్రిష క్లాసిక్ సినిమాల్లోని డైలాగులను గుర్తుచేసుకుంటూ ఈ పోస్ట్‌ను సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి తెచ్చారు.

- సినిమా డెస్క్, ఆంధ్రప్రభ



# నయన్‌కు డబుల్ ట్రీట్..

రెండు రోజులు.. రెండు సినిమాలు..

ఆగస్టు చివరి వారం నయనతారకు ప్రత్యేకంగా నిలవనుంది. కేవలం 48 గంటల వ్యవధిలో ఆమె నటించిన రెండు విభిన్న చిత్రాలు విడుదల కానున్నాయి. ఆగస్టు 26న యష్ నటించిన 'టాక్సిక్', 28న కవిన్ హీరోగా తెరకెక్కిన 'హాయ్' ప్రేక్షకుల ముం దుకు రానున్నాయి. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రూపొందిన 'టాక్సిక్' పాన్ ఇండియా గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా కాగా.. ఇందులో నయనతార పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. మరోవైపు విష్ణు ఎడవన్ తెరకెక్కించిన 'హాయ్' లైట్‌హార్టెడ్ రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందింది. ఇందులో కవిన్‌తో కలిసి నయనతార కీలక పాత్ర పోషిస్తున్నారు. రెండు సినిమాల్లోనూ నయనతార పాత్రలు పూర్తిగా భిన్నంగా ఉండటం విశేషం. ఒకటి భారీ యాక్షన్ చిత్రం కాగా.. మరొకటి ప్రేమ, బంధాలు, భావోద్వేగాల చుట్టూ సాగే కథ. దీంతో రెండు రోజుల్లో రెండు విభిన్న పాత్రల్లో నయనతారను చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# డిసికి మహేశ్ ఫిదా

'ఒరిజినల్ అండ్ అవుట్‌స్టాండింగ్' అంటూ ట్వీట్

ఇటీవల విడుదలైన 'డిసి' చిత్రంపై టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేశ్ బాబు ప్రశంసల వర్షం కురిపించారు. లోకేశ్ కనకరాజ్ హీరోగా, అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రొటీన్ కథాంశాలకు భిన్నంగా రస్టిక్ ట్రీట్‌మెంట్‌తో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. తాజాగా 'డిసి' చిత్రాన్ని వీక్షించిన మహేశ్‌బాబు సోషల్ మీడియా వేదికగా తన స్పందనను పంచుకున్నారు. 'డిసి.. ఒరిజినల్ అండ్ అవుట్‌స్టాండింగ్ సినిమా. సినిమా చాలా కూల్‌గా అనిపించింది. ప్రతి సన్నివేశాన్ని ఎంతగానో ఆస్వాదించాను. చిత్ర యూనిట్ అందరికీ నా హృదయపూర్వక అభినందనలు' అంటూ ఎక్స్ వేదికగా ప్రశంసించారు. మహేశ్‌బాబు చేసిన ఈ ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఓ స్టార్ హీరో నుంచి లభించిన ప్రశంస చిత్రబృందానికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది. మహేశ్‌బాబు ట్వీట్‌కు సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ స్పందిస్తూ.. "మీ ట్వీట్‌కు ధన్యవాదాలు సార్" అంటూ కృతజ్ఞతలు తెలిపారు. లోకేశ్ కనకరాజ్ నటన, అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వ శైలి, అనిరుధ్ సంగీతం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని చిత్రబృందం చెబుతోంది. మహేశ్‌బాబు ప్రశంసలతో 'డిసి'పై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.







# వెకేషన్‌లో ఐశ్వర్యా హల్‌చల్

'అద్భుతమైన జ్ఞాపకాలను మాత్రమే దాచుకోవాలి' అంటూ పోస్ట్

తెలుగు మూలాలు ఉన్నప్పటికీ తమిళ చిత్రసీమలో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్యా రాజేష్ తాజాగా సోషల్ మీడియాలో సందడి చేశారు. ఇటీవల విహారయాత్రకు వెళ్లిన ఆమె.. అక్కడ తీసుకున్న అందమైన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. "వస్తువులను కాదు.. అద్భుతమైన జ్ఞాపకాలను మాత్రమే దాచుకోవాలి" అనే క్యాప్షన్‌తో ఐశ్వర్యా రాజేష్ షేర్ చేసిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గ్రీన్ కలర్ లెస్ అసిమ్మెట్రికల్ టాప్, డెనిమ్ షార్ట్స్‌లో ఆమె ఎంతో స్టైలిష్‌గా కనిపించారు. నేచురల్ లుక్‌కు గ్లామరస్ టచ్ జోడించిన ఈ ఫొటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఫొటోలు చూసిన నెటిజన్లు ఐశ్వర్య అందాన్ని ప్రశంసిస్తూ లైక్స్, కామెంట్లతో సందడి చేస్తున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ.. విహారయాత్రలతో వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూ అభిమానులతో తన ఆనందాన్ని పంచుకుంటున్నారు.

### చేతినిండా సినిమాలు

తెలుగు అమ్మాయి అయిన ఐశ్వర్యా రాజేష్‌కు తమిళ చిత్ర పరిశ్రమలోనే ఎక్కువగా స్టార్‌డమ్ లభించింది. అయితే విక్టరీ వెంకటేశ్ సరసన నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం ఘన విజయం సాధించడంతో తెలుగులోనూ ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం తెలుగులో 'ఓ సుకుమారి' తో పాటు తమిళంలో 'కరుప్పర్ నగరం', 'మహేంద్రగిరి వారాహి' చిత్రాల్లో నటిస్తున్నారు. అలాగే కన్నడలో 'ఉత్తరకాండ' తో అరంగేట్రం చేయనున్నారు. గ్లామర్ పాత్రలకంటే నటనకు ప్రాధాన్యం ఉన్న విభిన్నమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్న ఐశ్వర్యా రాజేష్.. మరోవైపు వెకేషన్ ఫొటోలతో సోషల్ మీడియాలోనూ తన అభిమానులకు సరికొత్త వైబ్స్ అందిస్తున్నారు.

# మైమరిపించే అందం!

## చీరకట్టులో మానస వారణాసి..

తెలుగు సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న మానస వారణాసి కొత్త తరానికి చెందిన ప్రతిభావంతమైన టాలెంట్‌గా ఆకట్టుకుంటున్నారు. అందం, అభినయంతో పాటు విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. కొత్తదనాన్ని ప్రోత్సహించే కథల్లో భాగమవుతూ ప్రేక్షకులకు దగ్గరవుతున్న మానస.. భవిష్యత్తులో మరింత మంచి అవకాశాలతో మెప్పించే టాలెంట్‌గా నిలుస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక అందాల రాశి, తెలుగమ్మాయి మానస వారణాసి సోషల్ మీడియాలో జోరుమీద ఉన్న సంగతి తెలిసిందే. నిరంతరం లేటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ, ఈ బ్యూటీ తన అభిమానులను ఎంగేజ్ చేస్తోంది. తనదైన సౌందర్యం.. ఆకట్టుకునే శైలితో కళాత్మక రూపం మురిపిస్తూనే ఉంటుంది. ఇటీవల 'బిగమింగ్' అనే చిన్న ట్యాగ్‌తో షేర్ చేసిన లేటెస్ట్ శారీ లుక్ ఫోటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. సొరా బై స్వప్న డిజైన్ చేసిన సంప్రదాయ చీరకట్టులో మానస ఎంతో ప్రశాంతంగా, క్లాసిక్ లుక్‌లో మెరిసిపోయారు. ఈ ఫొటోలు ఆధునిక మోడలింగ్ శైలికి...భారతీయ సంప్రదాయానికి చక్కని మెర్జర్ గా కనిపిస్తున్నాయి. సంప్రదాయ చీరకట్టులో మానస స్టైల్ కంటెంట్, ఆత్మవిశ్వాసం అభిమానులను కట్టిపడేసింది. వేకువఝాము వెలుగు రేఖలను... ప్రకృతి లయనూ మిళితం చేస్తూ తీసిన ఫోటోగ్రాఫ్స్ యూనిక్ అప్పియరెన్స్ తో మైమరిపిస్తున్నాయి. ఒక మాజీ మిస్ ఇండియాగానే కాకుండా సినీ రంగంలో ప్రతిభావంతమైన నటిగా మానసకు ఇప్పటికే గుర్తింపు రావడంలో ఫ్యాషన్ ఎంపికల పాత్రను విస్మరించలేం.